

చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభకు పెద్ద ఎత్తున తరలివచ్చిన జనం, అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



# మళ్ల మనమే వస్తున్నాం..


**మీ ఖాతాల్లో పడాల్సిన రైతు బంధును పడకుండా అడ్డుకున్న కాంగ్రెస్‌కు మీరెట్ల మద్దతిస్తరు..**

# 6న రైతుబంధు వేసుకుందాం

**కాంగ్రెస్ కుట్రలను ప్రజలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలూ ఆలోచించాలే..**

## చేవెళ్ల మొత్తానికి ఒకే విడతలో దళితబంధు ఇస్తాం

- కాంగ్రెసోళ్లు గింత నీచంగా ఆలోచిస్తరా..?
- ఇసుంటి పార్టీని నమ్మితే మీ కొంప కొల్లారం కాదా.?
- మళ్ల ఎనకటి దరిద్రపు రోజులే తెచ్చుకుంటరా?
- ఈ దుష్ట దుర్మార్గ కాంగ్రెస్ శక్తి 3వ తేదీ వరకే..
- పాలమూరు ఎత్తిపోతల తొలి ఫలం చేవెళ్లకే
- కాంగ్రెసోళ్లు వేసిన దొంగ కేసులతోనే ఆలస్యమైంది
- ఇచ్చిన మాట ప్రకారం 111 జీవోను ఎత్తేశాం
- పరిశ్రమల ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నరు
- షాబాద్‌కు బడా కంపెనీలు.. వేలమందికి ఉద్యోగాలు
- హైదరాబాద్ పక్కనే ఉన్న ఈ ప్రాంతానికి.. రానున్న రోజుల్లో మంచి భవిష్యత్తు
- యాదయ్య ఈసా, మూసీ వాగులపై బ్రిడ్జీలు వేయించిండు
- చేవెళ్ల ప్రజా ఆశీర్వాద సభలో సీఎం కేసీఆర్



అభ్యర్థి కాలె యాదయ్య

"కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలల్ల కూడా రైతుబంధు తీసుకునేటోళ్లు చాలా మంది ఉన్నరు. మీ ఖాతాల్లో పడాల్సిన రైతు బంధును పడకుండా అడ్డుకున్న కాంగ్రెస్‌కు మీరెట్ల మద్దతిస్తరు.. ఇసుంటి కాంగ్రెస్‌కు మద్దతిస్తే మీ కొంప గూడా కొల్లారం కాదా.? మీకు రావాల్సిన రైతుబంధు ఆగిపోదా.? ప్రజలతో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఈ విషయమై బాగా ఆలోచించాలె. కాంగ్రెస్ కుట్రలను గుర్తెరిగి ఎన్నికల్లో ఓడగొట్టాలె. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే.. రాష్ట్రం మళ్ల ఎనకబడుతది. మళ్ల ఎనకటి దరిద్రపు రోజులే వస్తయి. అని సీఎం కేసీఆర్ అన్నారు."

"ఈ దుష్ట దుర్మార్గ కాంగ్రెస్ శక్తి 3వ తేదీ వరకే.. 6వ తేరీఖు నుంచి యథావిధిగా రైతుబంధు మీ ఖాతాల్లో జమ అవుతుందని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పిచ్చి కాంగ్రెసోళ్లకు పిచ్చి పట్టుకున్నది. ఒక రైతుబంధుతోనే ఒక్క విడత రైతుబంధు వేస్తేనే మనకు ఓట్లు వస్తాయని అనుకున్నరు. ఎన్ని రోజులు అయ్యింది రైతుబంధు ఇయ్య బట్టి. ఇప్పుడు టైం వచ్చింది. యాసంగి పంటలకు రైతులు పొలాలు తడుపుతున్నరు. రైతుబంధు వేయాలి. ఎలక్షన్ కమిషన్ పరిమిషన్ ఇచ్చినప్పటికీ ఇక దాన్ని ఇయ్యని యొద్దంటే.. ఇయ్యనియ్యొద్దని కాంగ్రెసోళ్లు ఢిల్లీకి పోయి ఎలక్షన్ కమిషన్‌కు దర ఖాస్తు చేసి ఆపించిండ్రు. ఎన్ని రోజులు ఆపుతవ్ నువ్వు. మూడో తారీఖు మళ్ల మన గవర్నమెంటే వస్తుంది. ఆరో తారీఖు రైతుబంధు వేసుకుంటాం."

రంగారెడ్డి, నవంబరు 27(నమస్తే తెలంగాణ): పాలమూరు ఎత్తిపోతల పథకం నుంచి జిల్లాలో తొలి ఫలం చేవెళ్లకే దక్కనున్న దనని, కృష్ణా నీళ్లకోసం రంది పడే అవసరం లేదని సీఎం కేసీఆర్ అన్నారు. చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలే యాదయ్యకు మద్దతుగా సోమవారం చేవెళ్లలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరై ప్రసంగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పెద్ద పెద్ద కంపెనీలు చేవెళ్లకు క్యూ కడుతున్నాయన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొత్తానికి ఒకే విడతలో దళిత బంధును మంజూరు చేస్తానని, దళితులందరూ బీఆర్ఎస్‌కు మద్దతుగా నిల వాలని పిలుపునిచ్చారు. కాలే యాదయ్యను గెలిపిస్తే కోరుకున్న పనులన్నింటినీ నెరవేరుస్తానని మాటిచ్చారు.

### మాటిచ్చిన.. 111 జీవో ఎత్తేసినం

నియోజకవర్గంలో ప్రధానంగా మూడు సమస్యలు ఉన్నా యని, అందులో 111 జీవో ఒకటని సీఎం కేసీఆర్ అన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి జీవోను ఎత్తేశామన్నారు. హైదరాబాద్‌కు ఆనుకుని ఉన్న ప్రాంతం కాబట్టి భవిష్యత్తులో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా మాస్టర్ ప్లాన్‌ను తయారు చేయిస్తున్నట్లు తెలిపారు. 111 జీవోను రెండు నెలల్లో క్లియర్ చేసే బాధ్యత తనదేనన్నారు.

### కొన్ని నెలల్లోనే వికారాబాద్, రంగారెడ్డి జిల్లాలకు..

పదేండ్లుగా కేసులు వేస్తూ కాంగ్రెసోళ్లు పాలమూరు ఎత్తిపో తల పథకాన్ని అడ్డుకుంటూ వచ్చిండ్రు. మొన్ననే క్లియర్ అయ్యింది. నేనే పోయి స్విచ్ ఆన్ చేసిన. ఇగ సాగు నీటి కోసం చింత అవసరం లేదు. కాంగ్రెసోళ్లు వేసిన దొంగ కేసులతోనే ఆల స్యమైంది తప్ప వేరేది లేదు. కృష్ణా నీళ్లలో మన వాటా మనకే ఉన్నది. ప్రాజెక్టు పూర్తయ్యాక మొదటగా నీళ్లు చేవెళ్లకే వస్తాయి. ఉద్దండాపూర్ నుంచి కాల్వల ద్వారా నీళ్లు వస్తాయి. మొన్నటి దాకా కోర్టు స్టేలు ఉండి పనులు ఆగిపో యాయన్నారు. కొన్ని నెలల్లోనే వికారా బాద్ జిల్లాకు ఆ తర్వాత రంగారెడ్డి జిల్లాకు బ్రహ్మాండంగా నీళ్లొస్తాయన్నారు.

### కొండగల్‌కు కోచ్ ఫ్యాక్టరీ వచ్చింది

చేవెళ్లలో పరిశ్రమలు ఏర్పాటు చేసేం దుకు పారిశ్రామిక వేత్తలు క్యూ కడుతున్నారు. షాబాద్‌కు వెల్‌స్పన్, కిటెక్స్ కంపెనీలు రాగా.. వీటితో వేల మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు. చందన్‌వె ల్లిలో అమెజాన్, కటేరా, హుందానా, ఈస్టర్ కంపెనీలు ఏర్పాట య్యాయి. సీతారాంపూర్‌లో ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ నిర్మాణం జరుగుతున్నది. ఖాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని కేంద్రం ఎగ్గొట్టినా.. కేటీఆర్, యాదయ్యల కృషితో శంకర్‌పల్లి మండలం కొండగల్‌లో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పా టైంది. ఇవన్నీ బీఆర్ఎస్ సర్కారు హయాంలో యాదయ్య ఎమ్మెల్యేగా ఉండగా వచ్చినవే. ఇంకా కాలుష్యం లేనటువంటి పరిశ్రమలు వస్తాయి. హైదరాబాద్ పక్కనే ఉండడం వల్ల పారి శ్రామికంగా ఈ ప్రాంతం రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం కేసీఆర్ అన్నారు.

"కాంగ్రెసోళ్లు ఎన్నికల్లో గెలుపుకోసం చెయ్యని లాలూచీ పనులు లేవు. ఎన్ని అడ్డమైన కుట్రలు చేయాల్నో అన్ని చేస్తున్నరు. రైతుబంధు దుబారా అంటరు. కరెంటు వృథా అంటరు. ధరణిని తీసే స్తమంటరు. ఇసుమంటి లంగ మాటలు చాలా మాట్లాడుతున్నరు. లంగ పనులు చాలా చేస్తున్నరు."

### దళిత వాడలు బాగుపడాలి

చేవెళ్ల ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గం కావడంతో అందరికీ దళిత బంధు కావాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య కోరారు. యాదయ్య కోరినట్లు వందశాతం ఒకే విడుతలో దళితబంధు ఇస్తానని దళిత సోదరులకు మాటిస్తున్న. దళిత వాడలను బాగుచేసుకుందాం. ఏ ఒక్క దళిత ఓటు వేరే పార్టీలకు పోవద్దని సీఎం కేసీఆర్ అన్నారు.

### యాదయ్య నాకే ఆర్డర్ చేస్తడు

ఎమ్మెల్యే కాలె యాదయ్య నాకు దగ్గర మనిషి. యాదయ్య అడిగితే నేను కాదనే ముచ్చట ఉండదు. నేను అందరికీ ఆర్డర్ వేస్తా.. కానీ యాదయ్య మాత్రం నాకు ఆర్డర్ వేస్తడు. ఇచ్చేదాక ఊరుకోడు. నా వెంట, మంత్రుల వెంటబడి ఈసావాగు, మూసీ వాగుల మీద బ్రిడ్జీలు కావాలని పట్టుబట్టి సాధించుకున్నారు. పంచాయతీరాజ్, ఆర్అండ్‌బీ మంత్రుల వెంటబడి బ్రిడ్జీలు సాంక్షన్ చేయించుకున్నారు. రైతుబంధు ఉండాలంటే, 24 గంటల కరెంటు కావాలంటే యాదయ్య గెలవాలి. యాద య్యను గెలిపిస్తే మీరు కోరుకున్న పనులన్నింటినీ చేస్తానని ప్రజ లకు సీఎం కేసీఆర్ మాటిచ్చారు.



సభకు తరలివస్తున్న మహిళలు

### ప్రజా ఆశీర్వాద సభ సక్సెస్...!

ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్లలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ప్రజా ఆశీర్వాద సభ సూపర్ సక్సెస్ అయ్యింది. సభకు ముఖ్య అతిథిగా బీఆ ర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ హాజరై బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్యకు మద్దతుగా ప్రసంగించారు. గాయని మధుప్రియ, బిత్తిరిసత్తి, ప్రసాద్ కళా బృందం ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎంపీ డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డి, శాసనసభ మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనచారీ, రంగారెడ్డి జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎంపీపీ, జడ్పీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌తో సమానంగా చేవెళ్లను అభివృద్ధి చేయండి

- మొయినాబాద్‌లో ఐటీ కంపెనీలు ఏర్పాటు చేయాలి
- సభావేదికగా సీఎం కేసీఆర్‌ను కోరిన అభ్యర్థి యాదయ్య
- షాబాద్ మండలంలో అనేక కంపెనీలు ఏర్పాటు చేస్తున్నందుకు కృతజ్ఞతలు

షాబాద్, నవంబర్ 27 : చేవెళ్లలో నిర్వహించిన సీఎం కేసీ ఆర్ ప్రజా ఆశీర్వాద సభలో బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య ప్రసంగించారు. చేవెళ్ల నియోజకవర్గం ఎస్సీ నియోజకవర్గమని, ఇక్కడున్న దళితులంతా చాలా వెనుకబడి ఉన్నారని, మా నియో జకవర్గానికి వందశాతం దళితబంధు అందించాలని ముఖ్య మంత్రి కేసీఆర్‌ను కోరారు. 111జీవో ఎత్తివేసినప్పటికీ కొంత మంది ప్రజల్లో అపోహ ఉన్నదని అన్నారు. గ్రామాల్లో 5వేల ఎక రాలకు ఒకటి చొప్పున రైతు వేదికల నిర్మాణం చేపట్టారన్నారు. దేశంలో 29 రాష్ట్రాలుంటే ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగా ణలో అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నార న్నారు. చేవెళ్ల మండలంలోని ఆలూర్‌లో 1200 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని తెలిపారు. షాబాద్, చందనవెల్లి, సీతా రాంపూర్‌లో ఏర్పాటు చేస్తున్న కంపెనీలతో వేలాది మందికి ఉపాధి లభించనున్నట్లు చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైల్వేకోచ్ ఫ్యాక్టరీ శంకర్‌పల్లి మండలం కొండకల్‌లో ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల మధ్యలో 500 ఎకరాల వరకు ప్రభుత్వ భూమి ఉన్నదని అక్కడ కూడా ఏదైనా కంపెనీ ఏర్పాటు చేయాలని కోరారు. మొయినాబాద్ మండలంలోని అజీజ్‌నగర్, పెద్ద మంగళారం, హిమయత్‌నగ ర్‌లో వెయ్యి ఎకరాల భూమి ఉన్నదని అక్కడ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి హైదరాబాద్‌తో సమానంగా చూడాలన్నారు. ఇప్ప టికే గండిపేట్ వరకు హైదరాబాద్ సిటీ అభివృద్ధి చెందుతున్న దని, చేవెళ్ల ప్రాంతం కూడా అభివృద్ధి కావాలన్నారు. 30వ తేదీన నియోజకవర్గం ప్రజలందరూ కారు గుర్తుకు ఓటు వేసి తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు.